**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.31.08.2018.**

# "చేరువ" కార్యక్రమం ద్వారా పోలీసింగ్ అంశాలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ, సలహాలు స్వీకరణ

పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల సేవలు, నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ట్రాఫిక్ పరమైన అంశాలపై పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలు, విధి విధానలు, ముఖ్యంగా ఈ మధ్య కాలంలో చేపట్టిన వినూత్న సామాజిక కార్యక్రమాల అమలు తీరుపై **"చేరువ"** పేరుతో ది.31.08.2018న పోలీసింగ్ అంశాలపై రాష్ట్ర స్థాయి బహిరంగ ప్రజాభిప్రాయ చర్చ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా విజయవాడ నగరంలో నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.

పోలీసింగ్‌పై ప్రజల సామాజిక దృక్పదం తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా వివిధ పోలీసింగ్ అంశాలపై ప్రజల సలహాలు తీసుకుని మరింత పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి మరో అడుగు ముందుకు వేయడం జరిగింది. తద్వారా పోలీసులు-ప్రజల మధ్య తత్సబంధాలు మెరుగుపడేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. అలాగే పోలీస్ శాఖ పనితీరు, వ్యవహార శైలి, చట్టాల అమలు, పోలీసింగ్ విధి విధానాలు, ప్రస్తుత పరిస్థితుల అధ్యయనం, వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలను గ్రహించి సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించేందుకు మార్గం సుగమం అవుతుంది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో లబ్బీపేట ఏ-కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ గారు విచ్చేయడం జరిగింది. అనంతరం "చేరువ" పోలీస్ వెబ్‌సైట్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ మరియు వాట్సప్ (నెం.94409 00822) నంబర్‌ను లాంచనంగా ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి గారు మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని విజయాలు సాధించవచ్చన నినాదాన్ని పరిగణలోకి తీసుకుని ఆ దిశగా ప్రజల భాగస్వామ్యాన్ని మరియు సలహాలు తీసుకోవడానికి మొట్టమొదటి సారిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. శాంతి భద్రతలు ఎక్కడ బాగుటాయో అక్కడికి మంచి పెట్టుబడులు వస్తాయని మరియు ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు మరియు మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై దృశ్య ప్రదర్శన ద్వారా అవగాహన కలిగించడంతో పాటు ఆయా అంశాల గురించి కార్యక్రమానికి హాజరైన ప్రజలు, వివిధ రంగాలకు చెందిన మేధావులు, విద్యార్ధుల నుండి సలహాలు, సూచనలు మరియు వారి ఆలోచనలను స్వీకరించి రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు మరియు విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమల రావు గారు వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

ప్రధానంగా మూడు అంశాలపై నిర్వహించిన ప్రజాభిప్రాయ చర్చా కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలకు సంబంధించి విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణ ఐపిఎస్ గారు, సైబర్ నేరాలకు సంబంధించి లా & ఆర్డర్ డిసిపి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు మరియు మహిళా భద్రతపై క్రైమ్ డిసిపి శ్రీ శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారు అవగాహన నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో వివిధ వర్గాలకు, రంగాలకు చెందిన ప్రజలు, మేధావులు, ప్రముఖులు, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థలకు చెందిన వారు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, అడ్వకేట్‌లు, సీనియర్ సిటిజన్స్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---xx---